సీతాకోక చిలక

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA HYDERABAD

ఆంధ్రపత్రిక

(FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO)

ANDHRA PATRIKA — Regd. No. H/HD 231—Licenced to Post Without Prepayment. — హైదరాబాదు — గురువారం 9–7–1981 — సంపుటం : 68 — సంచిక: 98 — పుటలు: 14 — వెల: 55 పైసలు — ★ HYDERABAD EDITION

ESTD. 1921 P.S. బ్రాండ్ తారపాలిన్స్ 100% గ్యారంటీ వాటర్ ప్రూఫ్
లారీలకు, బస్సులకు, పడవలకు, ప్యాక్టరీలకు మాకు కావలసిన సైజులలో లభించును
పెనుపోతుల సూర్యనారాయణరావు & సన్స్ ఫోన్ నెం. 135 సామర్లకోట తూ॥గో॥జిల్లా

ఆహార ధాన్యాలు మళ్లీ దిగుమతి?

న్యూఢిల్లీ, జూలై 8: కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ ఆర్. వెంకటరామన్ బుధవారం సాయంత్రం ప్రధాని శ్రీమతి గాంధీతో సుదీర్ఘ సమాలోచన జరిపారు. ద్రవ్యోల్బణం అదుపునకు ప్రభుత్వం త్వరలో ప్రకటించనున్న చర్యలపై చర్చ సాగినట్లు తెలుస్తున్నది.

శ్రీ వెంకటరామన్ గత కొద్ది రోజులుగా ప్రధానితో సంప్రదిస్తూనే వున్నారు. ద్రవ్యోల్బణం అదుపునకు, స్థిరమైన ఆర్థికాభివృద్ధికి, తలపెట్టిన చర్యలను కేంద్ర కాబినెట్ ఈ వారంలో సమావేశమై నిర్ణయం తీసుకొనగలదని భావిస్తున్నారు.

నిత్యావసర వస్తువులైన గోధుమ, చక్కెర ధరలు పెరగకుండా చూసేందుకు ఈ రెండు సరుకులను దిగుమతి చేసుకోవాలనే ప్రతిపాదన కూడా వున్నది.

ఆహార శాఖ కార్యదర్శి శ్రీ బి.సి. గంగోపాధ్యాయ ఆహార ధాన్యాల కొనుగోలు విషయం పరిశీలించడానికి ప్రస్తుతం వాషింగ్టన్‌లో వున్నారు.

అమెరికా నుంచి కనీసం 20 లక్షల టన్నుల గోధుమను దిగుమతి చేసుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు వచ్చిన వార్తలపై అధికారులు ఏలాంటి వ్యాఖ్య చేయలేదు.

అయితే ఈ ఏడాది ధాన్య సేకరణ తక్కువగా వున్నందున ఈ పరిస్థితిని ఆసరాగా తీసుకుని, వర్తకులు లాభపడటాన్ని ప్రభుత్వం అనుమతించ జోదని, వ్యవసాయమంత్రి శ్రీ రావు బీరేంద్రసింగ్ ఇటీవల పలు పర్యాయాలు ప్రకటించారు.

భారత దేశం గత నాలుగేళ్ళుగా విదేశాల నుండి ఏలాంటి ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకోలేదు.

1980—81 సంవత్సరంలో దేశంలో 13 కోట్ల 20 లక్షల టన్నుల ధాన్యం పండింది. ఇంత రికార్డు స్థాయిలో ధాన్యం పండినా సేకరణ తగినంతగా జరగలేదు. ప్రభుత్వం వద్ద నిల్వలు కూడా కోటి 30 లక్షల టన్నుల స్థాయికి తగ్గాయి.

ఈ సీజనులో 64 లక్షల టన్నుల ధాన్యం మాత్రమే ప్రభుత్వం సేకరించ గలిగింది. ఇది నిర్దేశించిన లక్ష్యం కంటే బాగా తక్కువ.

కళైడోస్కోప్

మొన్నొక బస్సు గుద్దేసింది — అప్పట్నించి దీనినే ప్రధాన ద్వారంగా ఉపయోగిస్తున్నాం!

చైనా విదేశాంగ మంత్రిగా హాన్ నియాన్‌లాంగ్

బీజింగ్, జూలై 8: ఉప ప్రధాని శ్రీ హువాంగ్ హువా స్థానే తాత్కాలిక విదేశాంగ మంత్రిగా శ్రీ హాన్ నియాన్‌లాంగ్ నియమితులైనట్లు నవ చైనా వార్తా సంస్థ తెలిపింది. శ్రీ హువాంగ్ ఉప ప్రధాని పదవితోపాటు విదేశాంగ మంత్రి బాధ్యతలు కూడా ఇన్నాళ్ళూ నిర్వహిస్తున్నారు. అయితే ఆయన ఆరోగ్యం ఇటీవల సరిగా లేనందున ఈ మార్పు జరిగిందని దౌత్య వర్గాలు తెలిపారు.

శ్రీ హువాంగ్ ఇటీవల భారత్, శ్రీలంక, మాల్దీవుల్లో పర్యటించి బీజింగ్ తిరిగి వచ్చారు. ... వైనంత తక్కువగా వుండేట్లు చూడవలసిందిగా చైనా భారత ప్రభుత్వాన్ని కోరింది.

కమిటీ స్థాయిలో అస్సాం సమస్యపై చర్చలు సమాప్తం

న్యూఢిల్లీ, జూలై 8: కమిటీస్థాయిలో అస్సాం విదేశీయుల సమస్యపై మూడు రోజులుగా జరిగిన చర్చలు నేటి సాయంత్రం ముగిశాయి. అస్సాం ఉద్యమ నాయకులు రేపు దేశీయాంగ మంత్రి శ్రీ జైల్‌సింగ్‌ను కలుసుకుంటారు.

అక్రమంగా అస్సాంలో ప్రవేశించిన విదేశీయుల పునరావాసానికి ప్రభుత్వ ప్రోత్సాహ పథకంలోని నాల్గింట్ల విషయాలను ... అధికారులు తమ వాదాన్ని చెప్పేశారు. ఇక చెప్పేందుకు వారికేమీ లేవు.

1961—71 మధ్య కాలంలో తూర్పు పాకిస్తాన్ నుండి అస్సాంలో ప్రవేశించిన హిందువులకు పౌరసత్వము మంజూరు చేయాలని ప్రభుత్వము అనుకోవడమే గాకుండా వారిని రాష్ట్రంలోనే వుంచాలని చూస్తున్నదని, ఇది తమకు ఆమోదయోగ్యం కాదని అఖిల అస్సాం గణసంగ్రామ పరిషత్ కన్వీనరు శ్రీ జతిన్ గోస్వామి విలేకరులతో చెప్పారు.

1961—71 మధ్యన అస్సాంలో ప్రవేశించిన విదేశీయులందరినీ బయటకు పంపకపోతే ... 1951—61 మధ్య వచ్చిన విదేశీయులందరినీ రాష్ట్రంలోనే వుంచుకునేందుకు అస్సాం ఒప్పుకుంటుందని ఆయన చెప్పారు.



మైసూరులో కూడా 8 మంది మృతి

230 మందిని బలిగొన్న కల్తీ సారా సంఘటనపై న్యాయ విచారణ

బెంగుళూరు, జూలై 8: ఇక్కడ కల్తీసారా త్రాగి చనిపోయిన వారి సంఖ్య 222 కి పెరిగింది. ఇది ఇలా వుండగా ఇక్కడ నుండే మైసూరుకు సప్లయ్ అయిన ఇదే కల్తీసారా త్రాగి అక్కడా 8 మంది చనిపోయినట్లు వార్తలందాయి. ఈ సారా త్రాగిన 20 మందిని మైసూరు ఆస్పత్రిలో చేర్చారు. వారి పరిస్థితి విషమంగా వుందట.

మైసూరులో ఈ కల్తీసారాను అమ్మిన 25 మందిని అరెస్టు చేశారు. వీరితో ఇక్కడ, అక్కడ అరెస్టు చేయబడినవారి సంఖ్య 90 కి పెరిగింది.

కల్తీసారా త్రాగి ఇంతమంది ప్రపంచంలో ఎక్కడా చనిపోలేదు. చనిపోయిన వారిలో 57 మంది స్త్రీలు. చనిపోయిన మరికొంత మంది విషయం పోలీసులకు తెలియజేయబడలేదు. వారిని కూడా లెక్కలోకి తీసుకుంటే చనిపోయిన వారి సంఖ్య యింకా చాలా ఎక్కువే వుంటుంది. ఒక్క బవురింగ్ ఆస్పత్రిలోనే 130 మంది యింకా చావుబ్రతుకుల మధ్య వున్నారు. ఇతర ఆస్పత్రులలో చికిత్స పొందుతున్న వారిలో కూడా చాలా మంది ప్రాణానికి ప్రమాదమున్న వారి జాబితాలో వున్నారు.

ఈ సారాలో మిథైల్ ఆల్కహాల్ [తీవ్రమైన విషపదార్థం] కలిసినట్లు పరీక్షలో తేలింది.

ఉత్తర బెంగుళూరులో ఈ కల్తీసారా అమ్మినందుకు 60 మందిని అరెస్టు చేశారు. వీరిలో చాలా మంది స్త్రీలు.

ఈ దుర్ఘటనలో చనిపోయినవారి పిల్లలందరికీ పునరావాసం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అలాంటి పిల్లలను గుర్తించేందుకు పోలీసులను వినియోగించింది.

బెంగుళూరు చుట్టుప్రక్కల 3 గ్రామాలలో ఈ కల్తీసారా తయారు చేసినట్లు తెలిసింది.

దేశంలో ఇంతకు మున్నెన్నడూ లేనంతగా పెద్ద సంఖ్యలో కల్తీసారా త్రాగిన వారు మరణించిన సంఘటనపై న్యాయ విచారణకు కర్ణాటక ప్రభుత్వం ఉత్తరువు చేసింది.

ఈ విచారణ జరిపేందుకు ఒక న్యాయమూర్తి పేరు సూచించమని రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని కోరామని ముఖ్యమంత్రి శ్రీ ఆర్. గుండూరావ్ బుధవారం నాడు శాసనసభలో ప్రకటించారు.

ఇప్పటికి కల్తీసారా త్రాగి మరణించిన వారి సంఖ్య 222కు పెరిగిందన్నారు. ఇది ఇంకా పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ సంఘటన జరిగి 2 రోజులైనా నగర ఆస్పత్రులలో ఇంకా చాలామంది ప్రమాద స్థితి నుంచి బయట పడలేదు.

న్యాయ విచారణకు ప్రభుత్వం ఉత్తరువు చేసిందని ముఖ్యమంత్రి ప్రకటించిన అనంతరం మృతుల పట్ల సంతాప సూచకముగా సభను వాయిదావేశారు.

కల్తీసారా మృతులలో చాలా మంది బెంగుళూరు ఉత్తర భాగములోని మునిరెడ్డిపాలెం, ఆ పరిసర ప్రాంతాలకు చెందినవారేనని ముఖ్యమంత్రి చెప్పారు.

మృతుల సంఖ్య ఒకవంక పెరుగుతూనే ఉంది, మరోవంక ఈ సారా త్రాగి ప్రమాద స్థితిలో ఉన్నవారిని ఇంకా ఆస్పత్రులకు తీసుకువస్తూనే యున్నారు. ప్రతి ఐదు నిముషాలకు ఒకరు మరణించినట్లు వార్తలు వస్తున్నాయి.

కల్తీసారా త్రాగి ఇంత పెద్ద సంఖ్యలో మరణాలు సంభవించడం దేశములో ఇంతకు ముందెన్నడూ లేదని శ్రీ రావ్ అన్నారు. మద్రాసులో కొన్ని సంవత్సరాల క్రితం ఇలాంటి సంఘటనే జరిగి సుమారు 150 మంది మరణించారు. ఢిల్లీలో కొంతకాలం క్రితం 130 మంది మరణించారు.

ఆస్పత్రులలో డాక్టర్లు ఇలా కల్తీసారా త్రాగి ప్రమాదస్థితిలో ఉన్నవారి ప్రాణాలు కాపాడేందుకు శతవిధాల ప్రయత్నిస్తున్నారు. శ్రమ అనుకోకుండా కృషి చేస్తున్నారు. అయితే ఆ సారా విపరీతమైనది గనుక త్రాగినవారి కాలేయము, మూత్రపిండాలు, మెదడు బాగా దెబ్బ తిన్నాయని చెబుతున్నారు.

మృతుల అంత్యక్రియలకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని, వారి కుటుంబాలకు ప్రత్యేకంగా సహాయం చేయాలని నిర్ణయించిందని ముఖ్యమంత్రి తెలియజేశారు.

న్యాయవిచారణలో ఈ విషాద సంఘటన వెనుక ఎవరి హస్తమున్నదో కూడా బయట పడుతుందని శ్రీ గుండూరావు తెలిపారు.

ఈ విచారణ నివేదిక ఆధారంగా ప్రభుత్వం సముచిత చర్య తీసుకుంటుందని ఆయన చెప్పారు.

అనేక ఇళ్లల్లో పిల్లలు తప్ప మిగతా కుటుంబం యావత్తూ కల్తీసారాకు బలి అయినట్లు ఆయన తెలిపారు.

ముఖ్యమంత్రి శాసనసభలో ప్రకటన చేసిన తదనంతరం మృతుల సంఖ్య మరి కొంత పెరిగింది. ఈ రోజు మధ్యాహ్నం 1—30 గం. ల వరకు వారి సంఖ్య 201 కి చేరుకున్నది. వీరిలో 51 మంది స్త్రీలు.

ఇంకా చాలా మంది ప్రమాదస్థితిలో ఉన్నారని, మృతుల సంఖ్య 250 దాట వచ్చునని ప్రభుత్వ ఆస్పత్రులలో కల్తీసారా త్రాగి అస్వస్థులైనవారికి చికిత్స జరుపుతున్న వైద్యులు తెల్పారు.

జాతి కలహాలపై బ్రిటన్‌కు భారత్ తీవ్ర ఆందోళన

న్యూఢిల్లీ, జూలై 8: భారతీయులు, ఇతర ఆసియన్ జాతీయులపై సౌతాల్, లివర్‌పూల్ పట్టణాలలో పెద్ద ఎత్తున శ్వేతజాతీయుల దాడులు జరగడం పట్ల భారత ప్రభుత్వం బ్రిటన్‌కు తన తీవ్ర ఆందోళన తెలియజేసింది. ఈ సంఘటనలపై బ్రిటన్‌లోని భారత హైకమీషన్ భారత ప్రభుత్వానికి సమాచారం అందించింది.

ఈ అల్లర్లలో ఎంతమంది భారతీయులు గాయపడిందీ ఇంకా తెలియ లేదని విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు విలేకరులకు చెప్పారు. హైకమీషన్ సిబ్బందికి కూడా రక్షణ లేకుండాపోయిందని ఇద్దరు అధికారులు దాడికి గురయ్యారని ఆయన అన్నారు.

భారతీయ సిబ్బందిపై దాడులు

గత వారాంతంలో లండన్ మధ్య ప్రాంతంలో జరిగిన వేర్వేరు సంఘటనలలో దురహంకారులైన శ్వేత జాతీయులు ఇండియా హవుస్ సిబ్బందిలోని ఇద్దరిపై దాడిజరిపారు.

ఆక్స్‌ఫర్డ్ వీధికి అవతల ఉన్న సౌత్ ఆడ్లీ వీధిలోని భారత హైకమీషన్ స్వంత భవనంలో డ్రైవరు శ్రీ కర్తార్ సింగ్ తన గదిలో కూర్చుని ఉండగా శ్వేతజాతీయులు ఆయనను స్పృహతప్పే వరకు కొట్టారు. వారు శ్రీ సింగ్‌ను గదిలో పెట్టి తాళం వేశారు. కాసెట్ రికార్డరు, మరికొన్ని వస్తువులు తీసుకుని పారిపోయారు. మరుసటిరోజు ఉదయం 4 గంటలకు పక్కగదిలో ఉన్న శ్రీ సింగ్ మూలుగులు వినిపించాయి. ...

శ్రీ సింగ్‌కు పక్క ఎముకలు విరిగిపోయాయి. అతడిని ఆస్పత్రిలో చేర్చారు.

మరో సంఘటన ఎంబేంక్‌మెంట్ ట్యూబ్ స్టేషన్‌లో జరిగింది. ఈ సంఘటనలో ఇండియా హవుస్ అధికారి శ్రీ రంగరాజన్‌ను దురహంకారులైన శ్వేత జాతీయులు మూటా తలపై కొట్టింది. ఆ సమయంలో శ్రీ రంగరాజన్ సతీమణి ఆయన చెంతనే ఉన్నది. ఎస్కలేటర్‌పై ఈ సంఘటన జరిగింది.

శ్రీ రంగరాజన్ తర్వాత వైద్యపరీక్ష చేయించుకున్నారు. ఆయనకు దెబ్బలేవీ తగులలేదు. ఆయన తిరిగి యధావిధిగా తన విధులకు హాజరవుతున్నారు.

లండన్‌లో తిరిగి అల్లర్లు

ఉత్తర లండన్‌లో ప్రధాన రహదారిపై 400 మంది నల్లజాతి యువకులు అల్లరికి దిగారు. దుకాణాలు దోచి, పోలీసులతో ఘర్షణ పడ్డారు.

ఒక మనిషి గొంతుక కోసివేయబడింది. మరొకరు కత్తిపోటుకు గురయ్యారు. ఉడ్‌గ్రీన్ ప్రాంతంలో 250 మంది నల్లవారు గుమికూడిపోలీసులను సీకొన్నారు. అల్లరిగాళ్ల పంపబడ్డాయి. ఒక పబ్లిక్ ... చరబడింది.

లివర్‌పూల్‌లో 200 మంది ఒక్కజాతి పిల్లలు గుమికూడగా వారిని పోలీసులు చెదరగొట్టారు.

మూలకారణం నిరుద్యోగమే

ప్రధానమంత్రి మార్గరెట్ థాచర్ పార్లమెంటులో ఒక ప్రకటనచేస్తూ, ఇటీవల దుర్వ్యాపారంకు పెరిగిపోతున్న నిరుద్యోగం, ఒక ముఖ్యకారణమని వలువురు భావిస్తున్నారని లండన్ ఎంపిలు అంటున్న పెద్ద సమస్య ఇదేనని తెలిపారు. అయితే టాక్స్‌టెత్ ప్రాంతంలో సంఘర్షణలకు అదే ముఖ్యకారణమని చెప్పలేమన్నారు.

హోంమంత్రి శ్రీ విలియం వైట్‌లా మాట్లాడుతూ ఇటువంటి సంఘటనలు ఈ దేశచరిత్రలోనే ఎన్నడూ జరగలేదన్నారు. భారతీయుల ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ వామపక్ష, మితవాదవర్గాలలో తీవ్రవాదశక్తులు ఈ అల్లర్లకు బాధ్యులని ఆరోపించారు. సౌత్‌హాల్ ఆసియన్లపై 'స్కిన్‌హెడ్స్' దాడులు జరపడం 'సిగ్గుచేటు' అనీ, 'తీవ్రమైన నేరమ'ని వర్ణించారు. పోలీసులపై దుర్మార్గాలు ఖండిస్తూ, జాతికలహాలు పెరుగుతూండడం ఆందోళన కలిగిస్తున్న విషాద నిజమేనని చెప్పారు.

★ షిరనారి!

బ్రిటన్‌లో ఉండిపోవడానికి అనుమతికోసం అధికారులతో రెండు సంవత్సరాలు పోరాడి గెలిచిన ఒక మహిళ ... 1976లో బ్రిటన్ వచ్చింది. ... జీవితం ... నెలలు మాత్రమే సాగింది. ... పెళ్లి ... భావించిన అధికారులు ఆమె బ్రిటన్‌లో ఉండడానికి అనుమతి నిరాకరించారు. అంతేగాక ఆ వధువుకి వివాహం జరిగేనాటికే ఆ భర్త వివాహితుడని కూడా వారు అన్నారు.

చివరకు ఆమె కేసు వలస వ్యవహారాల ట్రిబ్యునల్‌కు వెళ్ళింది. ఆమెను దేశం నుంచి పంపివేయాలని బ్రిటన్ అంతర్గత వ్యవహారాల శాఖ చేసిన విజ్ఞప్తిని ట్రిబ్యునల్ త్రోసిపుచ్చింది.

★ ఆదిశంకర కళాశాల

కాలడిలో నిర్మించిన "ఆదిశంకర కళాశాల" నెలకొల్పబడుతుందని కంచి కామకోటి పీఠాధిపతి కోజికోడ్‌లో పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

డిగ్రీకి ముందు తరగతి నుంచి ఎం. ఎస్‌సి. వరకు మగ విద్యార్థులకు సంస్కృతం, గణితం ఈ కళాశాలలో ఉచితంగా బోధించబడతాయి.

తెలంగాణ జిల్లా పరిషత్‌ల ఎన్నికలకు ఇం. కాం. అభ్యర్థులు

[ఆంధ్రపత్రిక ప్రతినిధి] హైదరాబాదు, జులై 8: తెలంగాణ ప్రాంతం జిల్లా పరిషత్తు ఎన్నికలలో కాంగ్రెస్ [ఐ] తరఫున పోటీ చేయడానికి అందరికీ ఆమోదయోగ్యమైన అభ్యర్థుల ఎంపికకోసం ప్రదేశ్ కాంగ్రెస్ [ఐ] కమిటీ పరిశీలకులు, మంత్రివర్గ సభ్యులు బుధవారం ఉదయం నుంచి రాత్రి ప్రొద్దుపోయేవరకు సుదీర్ఘమైన ఉపసంప్రదింపులు జరిపారు.

గురువారం ఉదయం జరిగే ఈ ఎన్నికలలో నామినేషన్లు వేయడానికి కనీసం 11 గంటల వరకూ సమయం వున్నప్పటికీ తీవ్ర చర్చల తర్వాత కూడా బుధవారం రాత్రి 8 గంటల వరకు కేవలం ఐదు జిల్లా పరిషత్తుల అభ్యర్థుల విషయంలో మాత్రమే అంగీకారానికి రాగలిగారు.

నిజామాబాద్, వరంగల్, మెదక్‌జిల్లా పరిషత్తులకు అభ్యర్థుల ఎంపికపై రాత్రి 10 గంటలవరకు ఏకాభిప్రాయం కుదరలేదు. ఈ రాత్రికి ఈ మూడు జిల్లాల అభ్యర్థులను కూడా నిర్ణయిస్తామని ప్రదేశ్ కాంగ్రెస్ [ఐ] అధ్యక్షుడు శ్రీ ఎం. ఎ. అజీజ్ విలేఖరులకు చెప్పారు.

ఆదిలాబాదు జిల్లా పరిషత్తు అధ్యక్ష పదవికి ... శ్రీ ... ఎంపిక చేశారు. ఖమ్మం జిల్లా పరిషత్తు అధ్యక్ష పదవికి శ్రీమతి వాణీ రమణారావును, ఉపాధ్యక్ష పదవికి శ్రీ ఎ. సీతారామయ్యను ఎంపిక చేశారు.

కరీంనగర్ పరిషత్తు అధ్యక్షుడుగా శ్రీ పి. కిషనరావు, ఉపాధ్యక్షుడుగా శ్రీ బి. జగన్మోహన్ రెడ్డి పోటీ చేయాలని ప్రదేశ్ కాంగ్రెస్ [ఐ] నిర్ణయించింది.

శ్రీ మల్లారెడ్డిని, శ్రీ కె. సుదీర్ రెడ్డిని నల్లగొండ పరిషత్తు అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులకు పోటీకి ఎంపిక చేశారు. రంగారెడ్డి జిల్లా పరిషత్తు అధ్యక్షుడుగా శాసన సభ్యుడు శ్రీ ఎ. జి. కృష్ణ, ఉపాధ్యక్షుడుగా శ్రీ ఎం. చంద్రశేఖర్ పోటీ చేస్తారు.

చాలాసేపు జరిగిన చర్చ అనంతరం మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్ష పదవికి పోటీ చేయడానికి శ్రీ బి. ఎస్. గౌడ్‌ను ఎంపిక చేసినట్లు శ్రీ అజీజ్ తెలిపారు.

అధ్యక్షులు, ఉపాధ్యక్షులతో పాటు పరిషత్‌లలో కో ఆప్ట్ చేయవలసిన సభ్యులను కూడా ప్రదేశ్ కాంగ్రెస్ [ఐ] నిర్ణయించిందని అన్నారు.

పై అభ్యర్థులలో శ్రీ బి. సీతారాం, శ్రీమతి రమణారావులు కూడా ఆయా జిల్లా పరిషత్తు సభ్యులుగా మొదట కోఆప్ట్ కావలసి వుంది. ఆ తర్వాతే వారికి అధ్యక్ష పదవులకు ఎన్నిక కావడానికి అర్హత లభిస్తుంది.

రాత్రి ప్రొద్దుపోయిన తరువాత పి. సి. సి. [ఐ] క్రిందివారిని క్రింది జిల్లా పరిషత్తుల అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులకు పార్టీ అభ్యర్థులుగా పోటీ చేయడానికి ఎంపిక చేసింది.

వరంగల్ జిల్లా పరిషత్ అధ్యక్ష పదవికి శ్రీ ఎం. నరసింహారెడ్డిని, ఉపాధ్యక్ష పదవికి శ్రీమతి ఎస్. విమలాదేవిని నిర్ణయించారు.

నిజామాబాద్ జిల్లా పరిషత్ అధ్యక్ష పదవికి శ్రీ గులాం నందానిని, ఉపాధ్యక్ష పదవికి శ్రీ ఎ. ఎ. నారాయణరెడ్డిని ఎంపిక చేశారు.

మెదక్ జిల్లా పరిషత్ అధ్యక్ష పదవికి శ్రీ సుబ్రహ్మణ్యంరెడ్డిని, ఉపాధ్యక్ష పదవికి శ్రీ మాణిక్‌రెడ్డిని ఎంపిక చేశారు.

గురువారం జరిగే జిల్లా పరిషత్ అధ్యక్ష ఎన్నికల నిర్వహణాధికారులుగా జిల్లాలకు నియమింపబడిన మంత్రులు ఇక్కడ నుంచి బయలు దేరి వెళ్లారు.

ఖమ్మం జిల్లా పరిషత్‌లో అధిక సంఖ్యలో రాజ్యసభ, శాసనమండలి సభ్యులు వున్నారు. 12 మంది శాసనమండలిసభ్యులు, ఆరుగురు పార్లమెంటు సభ్యులు ఈ జిల్లా పరిషత్ సభ్యత్వాన్ని స్వీకరించారు.

పంచాయితీ సమితుల్లో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలను గురించి సిఫార్సు చేయడానికి సమితి స్థాయిలో సలహా సంప్రదింపుల సంఘాన్ని ఏర్పాటు చేయాలని బుధవారం జరిగిన మంత్రి మండలి సమావేశంలో నిర్ణయించారు.

అభివృద్ధి కార్యక్రమాలనేగాక ప్రభుత్వం అప్పగించే ఇతర కార్యక్రమాలను కూడా ఈ సంఘం నిర్వహిస్తుంది.

సమితి స్థాయి సలహా సంప్రదింపుల సంఘంలో సమితి అధ్యక్షుడు, ఒక శాసనసభ్యుడు, ఒకరు పార్లమెంటు సభ్యులు ఒకరు సభ్యులుగా వుంటారు. ప్రభుత్వం సలహా సంప్రదింపుల సంఘం అధ్యక్షుని నియమిస్తుంది. రెవెన్యూ డివిజనల్ అధికారి ఈ సంఘం కార్యదర్శిగా వ్యవహరిస్తారు.

జగన్నాథరావుకు హోంశాఖకేటాయింపు

[ఆంధ్రపత్రిక ప్రతినిధి] హైదరాబాదు, జులై 8: ఆబ్కారీ శాఖమంత్రి శ్రీ సి. జగన్నాథరావుకు హోంశాఖను కేటాయించాలని ముఖ్యమంత్రి యోచిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ఆబ్కారీ శాఖను తాత్కాలికంగా ముఖ్యమంత్రి స్వీకరించే అవకాశం వుంది. శ్రీ జగన్నాథరావుకు హోంశాఖ కేటాయింపు ఉత్తర్వు గురువారం ఉత్తర్వు చేయనున్నారని అనుకుంటున్నారు.

రాష్ట్రంలో నక్సలైట్ల సమస్యను ... ముఖ్యమంత్రి శ్రీ అంజయ్యకు సహాయం చేయడం కోసం, ఒంటరిగా హోంశాఖను ... అప్పగించాలని ఆయన యోచిస్తున్నట్లు చెబుతున్నారు.

ప్రస్తుతం వున్న మంత్రులలోనే ఒకరికి హోంశాఖను కేటాయిస్తానని ... ముఖ్యమంత్రి శ్రీ అంజయ్య బుధవారం సాయంత్రం ఇక్కడ విలేఖరులతో మాట్లాడుతూ చెప్పారు.

జిల్లా పరిషత్ అధ్యక్ష పదవులలో తాము ఎవరినీ రుద్దబోమని, పార్టీ సిఫారసు చేసిన వారికే తాము ... శ్రీ అంజయ్య అన్నారు.

పంజగుట్టలో గోడకూలి ముగ్గురి మృతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, జూలై 8: పంజాగుట్టలో వాసవినిర్మాణంలోని ఒక గోడకూలి బుధవారం ముగ్గురు కూలీలు చనిపోయారు. నాగార్జున సహకార గృహ నిర్మాణ సంఘంనకు చెందిన ఒక నివాస ప్రదేశంలో ఇంటి కాంపౌండ్ గోడ నిర్మిస్తుండగా ఆ గోడ కూలిపోయింది.

గోడ కింద పడి కూలీలు శ్రీ హనుమప్ప (30), శ్రీ ఆంజనేయులు (35), లక్ష్మీ ఓక్కడే చని పోయారు. లింగప్ప (35) అనే కూలీ ఆస్పత్రిలో చనిపోయాడు. వీరు ముగ్గురూ పొట్ట చేత పట్టుకుని కర్నూలు నుంచి నగరానికి వచ్చారు.

నరసింహరాజు అనే ఈ కంట్రాక్టరు స్వంత ఇల్లు కట్టుకోడానికి ఈ కూలీలను పెట్టుకున్నారు. ఇంటి యజమాని శ్రీ నరసింహరాజుపై నిర్మాణం పనిని పర్యవేక్షిస్తున్న శ్రీ నారాయణరాజుపై పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు.

ప్రభుత్వ ఉద్యోగులుగా పంచాయతీరాజ్ సిబ్బంది

హైదరాబాద్, జులై 8: పంచాయితీ రాజ సంస్థల ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించాలని రాష్ట్ర క్యాబినెట్ బుధవారం నిర్ణయించింది. ఈ నిర్ణయం వెంటనే అమలులోకి వస్తుంది.

ఈ నిర్ణయంవల్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఏడాదికి రూ. 12 కోట్లు, అదనంగా ఖర్చవుతుంది. గ్రామ పంచాయితీ, సమితి పరిషత్ సిబ్బంది జీత భత్యాలు ప్రభుత్వమే జీతాలు చెల్లించవలసి వుంటుంది.

సిబ్బంది జీతాలకోసం పంచాయితీ రాజ సంస్థలకు మిగిలే నిధులు అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగించడానికి వీలు కలుగుతుంది.

హైకోర్టు నిర్ణయంపై అప్పీలు వెళ్లేది లేదు

ఏపి ప్రభుత్వం సాధారణంగా హైకోర్టు నిర్ణయాలపై సుప్రీంకోర్టుకు అప్పీలు చేయదని ముఖ్యమంత్రి శ్రీ అంజయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు.

జిల్లా పరిషత్ అధ్యక్షుల ఎన్నికకు సంబంధించి జారీచేసిన ఆర్డినెన్సులను, నోటిఫికేషన్లను సవాలు చేస్తూ హైకోర్టులో దాఖలైన రిట్ల సందర్భంగా ఆయన ఈ ప్రకటన చేశారు. హైకోర్టు నిర్ణయానికి ఏపి ప్రభుత్వం కట్టుబడి వుంటుందన్నారు.

పురపాలక సంఘాలకు ఎన్నికైన సభ్యుల నుండే అధ్యక్షుని ఎన్నుకోవాలని ప్రభుత్వం యిటీవల చేసిన నిర్ణయాన్ని అమలులోకి తెస్తూ గవర్నరు ఆర్డినెన్సును జారీచేశారు. ఈ ఆర్డినెన్సు 1965 ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టాన్ని సవరిస్తుంది.

అల్వాల్ గ్రామం దగ్గరవున్న 30 ఎకరాల భూమిని సైనిక, వైమానిక దళ సిబ్బందికి ఇళ్ల నిర్మాణానికిగాను ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు.

మద్రాస్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి రాజీనామా

మద్రాసు, జులై 8: మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యం. యం. ఇస్మాయిల్ రాజీనామా చేశారు. హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి శ్రీ సి. ఆర్. గోకుల కృష్ణన్‌కు గురువారం నుంచి ప్రధాన న్యాయమూర్తి బాధ్యతలు స్వీకరించ వలసిందిగా రాష్ట్రపతి కోరారు.

జస్టిస్ ఇస్మాయిల్ క్రితంలో కేరళ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బదిలీ చేయబడ్డారు. అప్పటినుంచి ఆయన సెలవులో వున్నారు. బుధవారంతో ఆయన సెలవు కాలం ముగిసింది.

శ్రీ ఇస్మాయిల్ సెలవు పెట్టిన నాటి నుంచి మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి శ్రీ గోకుల కృష్ణ తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరిస్తున్నారు. ఇప్పుడు కొత్తగా ఆయన ప్రమాణ స్వీకారం చేయనక్కరలేదు.

టెలిఫోన్ కేంద్రంలో అగ్ని ప్రమాదం

హైదరాబాదు, జులై 8: ఇక్కడ సచివాలయంలోని టెలిఫోన్ ఎక్స్ఛేంజిలో నేటి సాయంత్రం అగ్ని ప్రమాదం సంభవించింది. అగ్నిమాపక దళంవారు వెళ్లి మంటలు ఆర్పారు.

ఆంధ్రపత్రిక

గంటల పంచాంగం

శ్రీ దుర్మతి నామ సం. ఆషాఢ శుద్ధ అష్టమి
1981వ సం. జూలై 9 గురువారం శుద్ధ అష్టమి రా. 9—08, హస్త ఉ. 8—24, వర్జ్యం రా. 5—17 ల 7—08 కు.
1981వ సం. జూలై 10 శుక్రవారం శుద్ధ నవమి రా. 11—20, చిత్త ఉ. 11—03, వర్జ్యం రా. 5—19 ల 7—07 కు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు (1938 - 1972)

ఆయుశ్శేయమి యెవరిరచిన వరవర యేప్రియము లవ మవంబువకగు ధా
వాదులకు వవి పేయకునికి వరాయణము వరమ ధర్మపథముం కెల్లన్
(మహాభారతము)

శ్రీ దుర్మతి నామ సం. ఆషాఢ శుద్ధ అష్టమి గురువారం

బెంగళూరు దుర్ఘటన

బెంగుళూరు పరిసర ప్రాంతంలో నాటుసారా తాగి రెండు వందల మందిపైగా మరణించినట్లు వార్తలు తెలుపుతున్నాయి. ఇది ఒక దారుణమైన సంఘటన. దీనివలన నష్టపోయిన వారందరికీ ఇతరుల సానుభూతి, సహాయం అవసరం. ప్రభుత్వంవారు అన్ని విధాలుగానూ తగిన చర్యలు తీసుకోనగలరని ఆశించాలి. భారతదేశంలో మద్యపాన నిషేధానికి ప్రత్యేక స్థానం ఉంది. అసలు భారత రాజ్యాంగమే మద్యపాన నిషేధం అతిముఖ్యమైనదని అంటోంది. మత్తుపదార్థాల వాడకం మంచిదికాదని మత ప్రచారకులు, సంస్కర్తలు తెలుపుతూనే ఉంటారు. భారతదేశంలో మహమ్మదీయ మతానికి చెందినవారు చాలామంది ఉన్నారు. కనుక మద్యపాన నిషేధానికి మరింత ప్రాధాన్యం ఉంది. తీవ్ర మహమ్మదీయ మతాభిమానులు అధికారంలో ఉన్న దేశాలలో మద్యపాన నిషేధం ఉంది. పాకిస్తాన్ దీనికొక నిదర్శనం. ఒకప్పుడు అమెరికా సంయుక్త రాష్ట్రాలలో కూడా మద్యపాన నిషేధం ఉండేది. అది ఏమాత్రం నెగ్గక పోవడంతో దానివలన ఎన్నో రకాల ఇతర సమస్యలు ఉత్పన్నం కావటంతో మద్యపాన నిషేధాన్ని తొలగించారు. రష్యాలో తాగుడు ఒక చెప్పుకోదగిన సమస్యగానే వర్ణింపబడుతూ ఉంటుంది. ప్రపంచం అంతటా నేరంగా పరిగణింపబడేది ఏదీ నిజంగా తగ్గటం లేదని నిపుణులు అంటారు. పాశ్చాత్య దేశాలలో నేరం పెద్ద వ్యాపారాలలాగా నిర్వహింపబడుతూ ఉంటుందని అందరూ అంగీకరిస్తారు. ఈ దేశాలలో సారాయి వాడకం అదుపు తప్పిందని కూడా కొందరు హెచ్చరిస్తూ ఉంటారు. భారతదేశంలో అధునిక నాగరికతగా వర్ణింపబడేది పెరిగిన ప్రాంతాలలో నేరాలు అధికంగా ఉంటాయి. దొంగరవాణాలు, అక్రమవ్యాపారాలు లేని మహానగరాలు ఉండవు. కొన్ని విషయాలలో ప్రభుత్వమే అక్రమంగా పిలవబడే వ్యాపారాలని పోలినవాటిని చేస్తూ ఉంటుంది. పట్కా జూదం మంచిదికాదని ఎందరో అంటూ ఉంటారు. వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు లాటరీలు నడుపుతున్నాయి. మద్యపానం తప్పు అంటున్నారు. ప్రభుత్వంవారే సారాయి చేసి అమ్ముతారు. ధనార్జనకి సంబంధించినంతవరకు ఎన్నో నీతులు చెప్పే వారు మద్యపానంవల్ల జరిగే దారుణాలని అసలే పట్టించుకోరు. మేధావులుగా చలామణి అయ్యేవారు కొందరు మద్యపాన నిషేధం కోరటం అనాగరికం అన్నట్లు మాట్లాడతారు. గాంధీ మహాత్ముని కారణజన్ముని చెప్పుకునేవారే మద్యపాన నిషేధాన్ని తొలగించాలంటూ ఉంటారు. తమిళనాడులో కాంగ్రెసుని మొదటినుంచి వ్యతిరేకిస్తూ వచ్చిన ద్రావిడ రాజకీయ పక్షాలవారే మద్యపాన నిషేధాన్ని ఏదయినంత వరకు కొనసాగిస్తూ వచ్చారు. ఒక విధంగా చెప్పాలంటే మద్యపాన నిషేధం పనిచేయదనటం మానవ సమాజంలోని బలహీనతలను ఒప్పుకోవటమే. ఇతర సాంఘిక సమస్యల పరిష్కారం కోసం అన్వేషించినప్పుడు కూడా ఊరక, తాత్కాలిక వైఖరి అవలంభించవచ్చు. భారతదేశంలో నేరాలుగా పిలవబడే వాటిని బహిరంగంగా చేసే వారికి శిక్షలు పడే అవకాశాలు సన్నగిల్లిపోతున్నాయేమో నన్న అనుమానం తరచు ఎందుకో కలుగుతూ ఉంటుంది. అత్యున్నత పదవులలో ఉన్నవారు మొహమాటాలు లేకుండా అక్రమాలనతగిన వాటిని సమర్థిస్తున్నారు. రాజకీయాల "సహజసాయి" ఇంతే అని వాదించటానికి వీలు ఉంది. బెంగళూరువద్ద జరిగిన సారాయి ఉదంతం "ప్రజా జీవితంగా" వర్ణింపబడేదానికి సంబంధించిన నైతిక ప్రమాణాలని గురించి ఆలోచనలు రేకెత్తించకుండా ఉండవు. అధికారంలో ఉన్నవారు విచారణ నెలకొల్పవచ్చు, శిక్షలు విధించవచ్చు. కాని, వారు ఏమిచేసినా జనసామాన్యంలో చెప్పుకోదగిన సంచలనం ఏదీ కలుగదనే అనిపిస్తుంది. కనీసం ఈ ఉదంతం కొందరు వ్యక్తులకి తగిలిన అఘాతంగా భావించి వీలయినంత ఉపశమనం కలిగించటం ప్రభుత్వంవారి విధి.

అనాధులకు ఉచిత న్యాయం

కర్నూలు, జూలై 8: వెనుకబడిన దళిత వర్గాల వారికి రాజ్యాంగ చట్టప్రకారం న్యాయం కలుగడానికి వారికి ఉచిత న్యాయ సహాయం చేయాలని, రాష్ట్ర న్యాయ శాఖమంత్రి శ్రీ ఏరాసు అయ్యపురెడ్డి కర్నూలులో బార్ కౌన్సిల్ సభ్యుల నుద్దేశిస్తూ పైనిర్ధంగా ఉపన్యసించారు.

ప్రారంభంలో ... కర్నూలు బార్ నూతన అధ్యక్షుడు శ్రీ ఎస్. ఏ. సత్తార్ స్వాగతం చెప్పారు.

శ్రీ కె. రామకృష్ణారావు నూతన కార్యవర్గ సభ్యులచే ప్రమాణస్వీకారం చేయించారు.

అంతకుముందు సభకు అధ్యక్షుడు శ్రీ కె. మునిరత్నం అధ్యక్షతన సమావేశం జరిగింది. కార్యదర్శి శ్రీ సతీష్ నివేదిక చదివారు.

శ్రీ ఎన్. శ్రీనివాసాచారి ముఖ్య అతిథిని పరిచయం చేశారు.

కార్యదర్శి శ్రీ గోవిందసింగ్ వందన సమర్పణ చేశారు.

జాతీయ బ్యాంకులలో పెరుగుతున్న మోసాలు

దేశంలోని 14 పెద్ద వాణిజ్య బ్యాంకులను 1969లో కేంద్రప్రభుత్వం జాతీయం చేసింది. అప్పటి నుండీ ఆ బ్యాంకుల నిర్వహణను ప్రభుత్వం చేపట్టింది. జాతీయం చేయబడిన బ్యాంకులు పేదల సముద్ధరణకు కృషి జరుపుతున్నాయని ప్రభుత్వం చెప్పుతున్నది. ప్రణాళికలలో నిర్దేశించిన లక్ష్య సాధనకు బ్యాంకులను ప్రభుత్వం ఉపయోగించుకొంటున్నది. 1980 ఏప్రిల్‌లో మరో ఆరు ప్రయివేటు బ్యాంకులను కూడా ప్రభుత్వం జాతీయం చేసింది. అయితే ఆ జాతీయ బ్యాంకుల నిర్వహణ మాత్రం సమర్థవంతంగా ఉండడంలేదు. జాతీయ బ్యాంకులు కొంత అభివృద్ధిని సాధించిన మాట వాస్తవమే. అయినప్పటికీ ఇటీవల జాతీయ బ్యాంకులలో మోసాలు ఎక్కువవుతున్నాయి. కేంద్ర ఆర్థికశాఖ మంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్ ఆ విషయాన్ని పార్లమెంట్‌లో ఒప్పుకున్నారు.

ఇంతవరకు జాతీయం చేయబడిన బ్యాంకులలో డబ్బు గల్లంతయిన కేసులు ఎనిమిదివేల వరకు గత పార్లమెంట్ సమావేశాలలో ప్రతిపక్షాలు వెల్లడించాయి. 1977—79 సంవత్సరాల మధ్య మూడువేల ఆరువందల తొమ్మిది కుంభకోణాలు జరిగాయి. కడచిన సంవత్సరం మొదటి ఆరు నెలల్లోనే ఏడు వందల ఆరుకుంభకోణాలు జరిగాయి. ఈ వ్యవహారాలలో బ్యాంకులు నష్టపోయిన సొమ్ము మువ్వయి కోట్ల రూపాయల వరకు ఉంటుందని అంచనా.

బ్యాంకులలో మోసాలు రకరకాలుగా జరుగుతుంటాయి. దొంగతనాలు, అప్పుల ఎగవేతలు, దొంగపేర్లతో డబ్బును డ్రా చేయటం, మోసంచేసి చెక్కులను డబ్బుగా మార్చుకోవడం, ఫలవంతం కాని పథకాలకు ఋణాలు మంజూరు చేయడం — ఈ విధంగా రకరకాల దోపిడీలకు బ్యాంకులు గురవుతున్నాయి. ఈ సంవత్సరం ప్రారంభంలో ఢిల్లీలో ఒక బ్యాంకులో సరిభయి లక్షల రూపాయలు గల్లంతు అయ్యాయి. ఆ బ్యాంకు మేనేజర్ రెండు వందల పేర్లతో పై మొత్తాన్ని ఇతర బ్యాంకులలో ఫిక్సెడ్ డిపాజిట్లలో వేసినట్లు విచారణలో తేలింది. మరో పెద్ద బ్యాంకులో రెండు లక్షల ఏభయి వేలరూపాయలను గల్లంతు చేసినందుకు ఇద్దరు పెద్ద అధికారులను సస్పెండ్ చేశారు. ఇంకొక బ్యాంకులో డైరెక్టర్లు తమలో తాము అప్పులు తీసుకొన్నారు. బ్యాంకులలో మోసాలు జరుగుతున్నట్లు, ఆ మోసాలతో పెద్ద పెద్ద అధికారులకు సంబంధం ఉంటున్నట్లు ఆర్థిక మంత్రి కూడా అంగీకరించారు.

అయితే ఇటువంటి మోసాలు కొన్ని మాత్రమే వెలుగులోకి వస్తాయి. మరి కొన్ని మరుగున పడిపోతాయి. బ్యాంకుల మీద ఎంతో నమ్మకంతో ప్రజలు దాచుకొన్న డబ్బు ఈ విధంగా కొందరు స్వాహా చేయడం గర్హించదగిన విషయం. మన జాతికి అవమానకరం. దోపిడీలు, దొంగతనాలు జరిగినప్పుడు పోలీసులు దోషులను పట్టుకొని కేసులు నమోదు చేస్తున్నారు. కాని బ్యాంకు అధికారులు, డైరెక్టర్లు కుమ్మక్కయి పెద్ద మొత్తాలను మింగి వేస్తుంటే వారిని ఎవరు పట్టుకోగలరు? ఈ సంఘటనలు ప్రభుత్వానికి తెలియకకాదు. అయినప్పటికీ అవి సజావుగా జరిగిపోతూనే ఉన్నాయి.

అంటే ఈ విధమయిన దోపిడీదారులకు ప్రభుత్వ తన అండదండలు ఉంటాయని అనుకోవాలి. పొరపాటుగా ఎవరయినా దొరికినట్లయితే వారిని పదవుల నుండి తాత్కాలికంగా సస్పెండ్ చేయడం, ఆ తరువాత నిర్దోషులుగా నిర్ణయించడం, తిరిగి పదవులను వారికి ఒప్పచెప్పడం సాధారణ విషయంగా మారింది. ఈ మోసాలకు అంతం లేకపోతే బ్యాంకులను జాతీయం చేసిన లక్ష్యాలు నెరవేరడం కష్టం. అంతేకాదు. దేశం ఆరాచక శక్తులు అక్రమంగా డబ్బు పొందడానికి బ్యాంకులు ముఖ్యమయిన కేంద్రాలుగా మారగలవు.

దేశంలోని పేదవారు మధ్యతరగతి ప్రజలు, వ్యాపారస్తులు, పారిశ్రామికులు కష్టించి సంపాదించిన డబ్బును బ్యాంకులలో కూడబెడుతున్నారు. ఈ డబ్బును నిర్మాణాత్మకమయిన కార్యక్రమాలకు వినియోగించాలి. బ్యాంకులలో మోసాలు జరగకుండా ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలి. బ్యాంకులు నిర్వహించే కార్యకలాపాలను పర్యవేక్షించడానికి ఒక అవధికార సంఘం వుండాలి. ఈ సంఘంలో అన్ని రాజకీయపక్షాలకు చెందిన పార్లమెంట్ సభ్యులు, రిజర్వు బ్యాంకు ప్రతినిధులు సభ్యులుగా వ్యవహరించాలి. బ్యాంకులో మోసం జరిగినట్లు తెలిసిన వెంటనే సమగ్రమయిన విచారణ జరిపించాలి. నేరస్తులను కఠినంగా శిక్షించాలి. నేరస్తులను కాపాడడానికి రాజకీయ నాయకులు ప్రయత్నించరాదు. బ్యాంకు డబ్బు ప్రజల డబ్బు గనుక ఆ డబ్బు దోపిడీకి గురికాకుండా చూడవలసినబాధ్యత ప్రభుత్వానిదే.

— అన్నపరెడ్డి కృష్ణారెడ్డి

లేఖలు

బాగుపడదా?

ఆర్యా, బనగాపల్లె ప్రభుత్వ జూనియర్ కళాశాల దుస్థితి చాలా శోచనీయంగా ఉన్నది. అసలు ఆ కళాశాలను గూర్చి అధికారులు పట్టించుకోవడంలేదు. విద్యార్థులు కూర్చొనుటకు గదులు లేవు. చెట్ల క్రింద, గోడల నీడ క్రింద కూర్చుని చదువుకుంటున్నారు. మధ్యాహ్నమయ్యే సరికి ఎక్కడ నీడ కనిపించదు. దీనితో విద్యార్థులు, ఉపాధ్యాయులు చాలా ఒత్తిడి పడుతున్నారు. కేవలం ఇంటర్మీడియట్ విద్యార్థులు మాత్రమే గదులలో కూర్చుంటున్నారు. 8, 9, 10 తరగతుల విద్యార్థులకు పై బాధలు తప్పుటలేదు. ఏ బాధలు ఎప్పుడు తీరుతాయో అని విద్యార్థులు అంటున్నారు. అసలు ఈ కళాశాల దుస్థితి ఈ జన్మలో బాగుపడదా?

కొనేటి ఎంగన్న, ఖాదీఆఫీసు బనగానపల్లె, [కర్నూలు]

"అందరికీ ఉండవు"

ఆర్యా, జూన్ 13.6.81న ఆనీ అక్కమాంబ పిఠాపురంగారి లేఖ చదివి నేను ఈ లేఖ రాయకుండా ఉండలేక పోతున్నాను.

మహిళావాణి శీర్షికలో ఆమె అభిప్రాయాలు రాసినారు. అవి అందరికీ ...

వాటిలో చాలా మంది ఫోటో ప్రచురణార్థం పంపుచున్నారేగాని సరైన అభిప్రాయాలు వచ్చుటలేదు. అది విచారించదగిన విషయం. స్త్రీల సమస్యలు చర్చ ... "చలం" పేరు ఎవరు రాసినట్లులేదు. స్త్రీలకొరకే తన జీవితాన్ని అంకితంచేశాడు. అయినా చలంపేరు స్త్రీలు తలుచుకోరు. ఇది మరీ విచారించదగిన విషయం.

కె. ఆర్. బ్లాండినా, కొయ్యలగూడెం (ప. గో)

ఇబ్బందులు

మహాశయా! రాజోలు తాలూకా కేశవదాసుపాలెం గ్రామంలో 10వ తరగతివరకు విద్యా సౌకర్యం లేక విద్యార్థులు ఇబ్బందులకు గురిఅగుచున్నారు. చింతలమోరి, అంతర్వేది, శంకరగుప్తం ఈ గ్రామాలన్నింటికీ మధ్య ఉన్నది ఈ కేశవదాసుపాలెం. పై గ్రామాలకు కూడా హైస్కూలు ...

... వలసిన సమయాన్ని ఈ "సుదీర్ఘయాత్ర"కు వృధాచేయవలసి వస్తుంది. అందుగురించి 7వ తరగతివరకు ఉన్న కేశవదాసుపాలెంలో 10వ తరగతివరకు పెంచినట్లయితే విద్యార్థులకు ఇబ్బంది ఉండదు. ఈ క్రొత్త తరగతులకోసం క్రొత్తగా బిల్డింగ్ కట్టవలసిన అవసరం ... 9, 10 తరగతులు ...

శిష్పలి

9—7—1981 గురువారం

శక సం. 1903 ఆషాఢం—18

* మేషం: ఆతురతతో పనులు సాధించుకో ప్రయత్నిస్తారు. ఒకటిగాకపోయినా ఒక విషయంలోనైనా ప్రగతి సాధించ మన్నారు మాటకు విలువ పెరుగలదినం.

* వృషభం: ప్రతిభ రాణించాలిదినం మాతన వస్తువులు కొనుగోలు చేయగలరు. మాతన విషయాలు తెలిసికోగల అవకాశమున్నది. పెద్దల అనుభూతిగం దినంగా, ఆనందదాయకంగా గడుపుతున్నారు.

* మిథునం: సాహిత్య కళా రంగాలలో మీకు అనుకూలత కనిపించనున్నది. మిత్రులతోనో పరిచితులతోనో ఉత్సాహం సంభవించే అవకాశమున్నది.

కిష్కింధ కాండ

సినీమారంగం

విక్రాంత కుమార్జీ

(విన్నాటి సంచిక తరువాయి)

... కుంటున్న ఆఫీసర్ దొంగతనం! ఇన్ని ఏళ్లయి ఎన్ని మెసేసినాడో.. ఇయాళ దొరికేడు! బంగారంకన్నా ఖరీదంట ఆగిన్ని పట్టుకపోతున్నాడు! గిన్ని!! సరే! పాన్పు దొరకాలిగాని బ్యాంకు సర్వీసు కూడా ఇస్తేసి, బైటకి తీసుకపోయి ఇద్దిద్దరు ఇనుము అమ్ముకొనే ఏసారం వాళ్ళకి అమ్మేస్తారు! పైగా మన్నాటి వర్కర్లు సంటారు! మనం ఒక పూచికపుల్ల బట్టుకెళ్లినావా వెంటనే సస్పెండ్... సోగ్స్‌సీట్! ఉద్యోగం గోవ్! సరి! సరి! సెప్పి సెప్పి మన సంగతే సెప్పాలి? సస్తేసేది మనం! ప్రాణాలొసన్నా కొట్టేదాన్లు! పెపెంచకం తీరే అంతరా గురుడా! పదేళ్లయినాది...నాను ఎల్లరుగానే పడున్నాను! ఫిట్టరు పని నేర్చుకున్నానా? ఫిట్టరు పరీక్ష కెల్లే అల్లోళ్లందరూ సను... నాను పెయిలు! ఇలా పడున్నాం దిరా బాబూ. ప్లాంటు!"

ఇలా వర్కర్లు వివిధ అభిప్రాయాలు వెలిబుచ్చారు. అందులో వో యూనియన్ రిప్రజెంటేటివ్ ఉన్నాడు. అతడన్నాడు.. "ఏమవుతుంది? ఆఫీసర్ కాబట్టి, రేపటికంతా హుష్ అవుతుంది! ఏ ఆఫీసరన్నా ఇంతవరకూ చోరీచేస్తూ పట్టుబడ్డాడా? ఈ ప్లాంట్లో? కాని లక్షల రూపాయల ప్లాంట్ ప్రాపర్టీ దొంగతనం చేసేవ్వరు వీళ్లే! ఆ వస్తువులు ప్లాంట్‌లోకి రావే రావు...అక్కడ్నించి అలా అలా పోతాయి!"

మరొకడు.. "ఆయారంయిన స్టీలు ప్లేట్లు షీట్లు... మంచివే క్వాలిటీ తక్కువయిందని స్క్రాప్ కింద అమ్మేసి, లక్షలు కొట్టేస్తున్నారు... ఎవరికి తెలీదు? ఇంక వేమన్ల తూచేటప్పుడు? అందులో ఎక్కువ బరువున్నా తక్కువ బరువురాసి డబ్బు లాగడం! కోట్లు కోట్లు ఖరీదు ...

... కిలో ఒంకాయలు బట్టుకెల్తున్నాడని ఊళ్ళు పట్టుకున్నారు. ఆ ఒంకాయలు వంచటంయిములో బయటకెల్లి కొనుక్కున్నానో అంటే ఇంటేనా? ఆ జవాన్‌గాడి కిచ్చేసి బయటపడ్డాడు! ఏడేళ్ల కిందట వో ఎలక్ట్రికల్ ఇంజినీరు డేవోడు... సుందర్ రాజా... కుమ... ఆడిపేరు... సుందరేసుడుడు... ఎవ్వరి తేవంతే... ఆడు కారు డిక్కీలో వోపెద్ద జనరేటర్ ఎట్టి బట్టుకపోతుంటే ట్టు గుంటే, నాకేటి తెల్సు...ఆ పని వర్కర్లే జేసినారంటే... నిజమే కోపవి అడ్డి ఒగ్గేసినారు!

ఇలా సాగింది ఆఫీసర్ల మీద వర్కర్ల అక్కసు.

అదేంటి గురూ... ట్రాన్స్‌పోర్ట్‌ డిపార్ట్‌మెంటోళ్లు కొత్త కార్లు దబాయిస్తించినారు గుర్తుందా ఏడాదికిందట? ఏరు పేకే? ఇంజిను నంబర్లు మార్చేసారు... తమ కార్లకి కొత్తింజిన్లు దిగించి, ఊళ్ల డొక్కింజన్లు ఆ కార్లకి అగిలించినారు "ఇంజన్నంబరుండదా?" కార్ల ఇంజన్నంబరూ మార్చేస్తున్నారు. డిపార్ట్‌మెంట్ వాళ్లు టాక్సీ ... ఏడాది కాకుండ ఆ అన్నీ డొక్కు డొక్కయిపోనాయి."

"ఆ సెక్యూరిటీ వోళ్లం జేమ న్నారు? ఈ ఇజిలెన్సోళ్లం జేమ న్నారు?" "మాం దొంగతనాలకి ఊళ్ల మద్దత్తే! ఇంకా ఇవి లెక్కోళ్లా? ఆడెటో యిటి ఇన్నో ద్దోన్ని వచ్చుడు ఎండుపక్కల్లోకుంటాడు వచ్చినయ్యి అన్ని.. ఎల్లిపోయేటప్పుడు పూరా పందిలా బలిసిపోతాడు. ఇంచాల తినితిని రెండు లారీ సామానులతో పోతాడు."

(ఇంకా వుంది)

ఆయుర్వేద సుభాషితాలు

(గత సంచిక తరువాయి)

మా ఊరికి వచ్చిన

గార్లలోఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆపాలని విజ్ఞప్తి

ఇన్‌స్పెక్టర్ గరుడ్ — బొమ్మలు: ప్రదీప్ సాథె — "సాక్షి!"





అస్సాం వరదల్లో నలుగురి మృతి: వేలాది ప్రజలకు నిరాశ్రయం

గౌహతి, జులై 8

అస్సాం వరద పరిస్థితి ఇంకా తీవ్రంగా ఉన్నట్లు తెలుస్తోంది. బ్రహ్మపుత్ర, బరక్ నదులలో వరదనీటి మట్టాలు పెరుగుతున్నాయి. పరిస్థితి ఇంకా తీవ్రతరం మెరుగుపడలేదు. ఇంతవరకూ ఈ వరదల్లో మరణించిన వారి సంఖ్య నాలుగుకు పెరిగింది. పోయిన వారం నాడు దరాంగ్ జిల్లా మంగల్‌దాయ్‌లో బోటుమునిగి ముగ్గురు మరణించారు. దిబ్రూఘడ్‌లో వరదనీటిలో ప్రవహిస్తున్న ఒక కాల్వలో [illegible] కొట్టుకుపోయాడు.

దిబ్రూఘడ్‌నుండి ధుబ్రీదాకా బ్రహ్మపుత్ర పరద ప్రమాదస్థాయిని దాటేసింది. గౌహతి వద్ద స్వాతంత్ర్య ప్రవాహం స్థాయికి దిగువ ప్రవహిస్తోంది.

అస్సాంలోని మొత్తం పది జిల్లాలలో 8 జిల్లాలు ఈ వరద దెబ్బకు చాలా నష్టపోయాయి. పంటలు బాగా దెబ్బతిన్నాయి. పొలాలలో పడవల [illegible] పోయాయి.

కామరూప్, గోల్‌పారా జిల్లాలలో వరదలో చాలా ఇళ్ళు కొట్టుకుపోయాయి. ఇంకా అనేక ఇళ్ళు నీటిలో మునిగిపోయాయి. వేలాది ప్రజలు నిరాశ్రయులైనారు. నిరాశ్రయులైనారంతా రోడ్లమీద, నదిగట్లమీద, సహాయ శిబిరాల వద్ద తలదాచుకుంటున్నారు. అనేక కుటుంబాలలో వారు ఇళ్ళ కప్పులమీద కాలక్షేపం చేస్తున్నారు. ధుబ్రీ—గౌరీపూర్ రోడ్డు నీటమునిగింది. ధుబ్రీ పట్టణంలో నీళ్ళు ప్రవేశించడంతో అనేక కుటుంబాలవారు ఇళ్ళు ఖాళీచేసి సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లారు.

విషాదంగా మారిన విహారయాత్ర

కొలంబో, జులై 8:

శ్రీలంకలో సెల్ దెనియాలో ఒక ప్రైవేటు బస్సు 100 అడుగులలోతు లోయలో జారిపడగా 12 మంది మరణించినట్లు తెలుస్తున్నది.

వీరిలో ఏడుమందుగురు ఒడిపిల్లలు, రెండున్నర సంవత్సరాల శిశువు, ముగ్గురు ఉపాధ్యాయులు ఉన్నారు. మరో 50 మంది బడిపిల్లలు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని సెల్ దెనియా ఆస్పత్రిలో చేర్చారు. బస్సులో 70 మంది ప్రయాణీకులు ఉన్నారు. వీరంతా విహారయాత్రకు వెళ్లి వస్తుండగా ప్రమాదం జరిగింది.

పి. వి. మాస్కో పర్యటన

న్యూఢిల్లీ, జులై 8:

సోవియట్ నాయకులతో చర్చలు జరపడానికి తాను ఈ నెలాఖరులో మాస్కో వెళ్లాలనుకుంటున్నట్లు విదేశాంగ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు తెలియచేశారు.

తాను మాస్కో ఎప్పుడు వెళ్లేదీ ఒకటి రెండు రోజులలో ఖరారు చేయబడుతుందని ఆయన లండన్‌నుండి తిరిగి రాగానే విమానాశ్రయంలో విలేఖరుల ప్రశ్నలకు జవాబిస్తూ చెప్పారు.



పనికి ప్రతిఫలంగా ఆహారధాన్యాలను స్వీకరిస్తున్న కార్మికుడు.

బయో - గ్యాస్‌కు గిరాకీ

మూడు [illegible] ట్రాక్టర్లను బయోగ్యాస్‌తో నడపడంపై ఇప్పుడు శ్రీలంకలో ప్రయోగాలు జరుగుతున్నాయి.

శ్రీలంకలోని పెంటు గ్రామీణ క్షేత్రాలలో నీరు తోడే పంపులు పనిచేయించడానికి కూడా బయో గ్యాస్ వాడుతున్నారు.

శ్రీలంక [illegible] పెక్కు క్షేత్రాల యజమానులు, తమ ఆవరణల్లో బయో గ్యాస్ కర్మాగా[illegible] ఏర్పాటుకి ప్రభుత్వ సంస్థల సహాయాన్ని అర్థిస్తారని కోరారు.

[illegible] ప్రాంతాలలో కొలంబిరీ పరిసరాలలో సుమారు మూడు వందల బయో గ్యాస్ కర్మాగారాలు నెలకొల్పబడ్డాయి.

ఇళ్లలో వంట చేసుకోడానికి, దీపాలు వెలిగించుకోవడానికి, మొదలైన అవసరాలకు క్షేత్రాల యజమానులు ఈ బయోగ్యాస్‌ను వాడుకుంటున్నారని చెబుతున్నారు.

శ్రీలంక పారిశ్రామిక వైజ్ఞానిక పరిశోధనాసంస్థకు చెందిన పరిశోధకుల బృందం బయోగ్యాస్ తయారీకి తగిన ప్రత్యామ్నాయ వనరులు అన్వేషిస్తున్నది.

యుద్ధనివారణకు యత్నిస్తాం

బొంబాయి, జులై 8:

ఈ ప్రాంతంలో యుద్ధాలు, సంఘర్షణలకు అవకాశం లేకుండా చూడటంకు భారత్ తన శక్తియుక్తిని ఉపయోగించాలని, అన్ని విధాలైన జాగ్రత్తలూ తీసుకోవాలని కేంద్ర రక్షణ మంత్రి శ్రీ శివరాజ్‌పాటిల్ కన్నారు. ఉపఖండ భూభాగంపై ఎవరు దాడిచేసినా తన శక్తిని తా వినియోగించి దాడి వెనుక్కి గందని చెప్పారు.

యుద్ధమంటే భయపడని, శాంతిని ప్రేమించని ఒక విధమైన ఉద్రిక్త స్థితి ప్రస్తుత ప్రపంచంలో నెలకొని ఉన్నదని,—దాని ప్రభావం మన దేశానికి కూడా కొంత ఉంటుందని ఆయన అన్నారు. మన ప్రాంతంలో కూడా పరిస్థితి అంత అనుకూలంగా లేదన్నారు.

ఇక్కడి మజగాన్ డాక్స్‌లో తయారైన లియాండర్ తరగతికి చెందిన ఆరవ ఫ్రిగేటుకు జల ప్రవేశోత్సవం చేస్తూ ఆయన ప్రసంగించారు. దీనితో మన నౌకాబలానికి మరింత బలం సమకూరినట్లు అయింది. నౌకాబలం సంతరించుకున్న పుణ్యం దేశానికి గల సాగర సంపదను మరింత బాగా వినియోగించుకునేందుకు ఉపయోగపడాలని ఆయనఅన్నారు. [illegible] గల ప్రత్యేక లక్షణాలు మానవజాతి కల్యాణానికి వినియోగపడాలన్నారు. సముద్రంలోని వనరులను దేశాభివృద్ధికి వినియోగించడానికి నౌకాబలానికి తోడ్పడాలని శ్రీ పాటిల్ అన్నారు.

కనీస వేతనాల సదస్సు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 8:

దక్షిణాది రాష్ట్రాలలో కనీస వేతనాలలో వ్యత్యాసాలను సరిదిద్దేందుకు [illegible] సిన చర్యలగూర్చి చర్చించేందుకు దక్షిణ మండల కనీసవేతనం సదస్సు ఈనెల 12, 13 తేదీలలో హైదరాబాదులో నిర్వహించబడుతుంది.

ఈ సదస్సును రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య ప్రారంభిస్తారు. రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ జి. వెంకటస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొంటారు.

ఆంధ్రప్రదేశ్ కనీసవేతనాల కార్యాచరణ సంఘం కన్వీనర్లు శ్రీయుతులు శ్రీ కె. శ్రీనివాసరావు, డి. వెంకటేశం, ఎస్. ఆర్. [illegible], ఎం. ఎస్. రామారావు, పి. [illegible] విలేఖరులతో మాట్లాడుతూ, ఈ సదస్సుకు దక్షిణాది రాష్ట్రాలనుండి సుమారు 150 మంది ప్రతినిధులు హాజరు కాగలరని భావించబడుతున్నారు.

వేతనాల స్థాయిని పెంచేందుకు, వేతనాలతోపాటు కరువు భత్యము ప్రవేశపెట్టేందుకు ఈ సదస్సు ఒక సంయుక్త కార్యక్రమాన్ని రూపొందించవచ్చునని వారు చెప్పారు.

దక్షిణాదిలో కేరళ రాష్ట్రంలో కనీస వేతనాలు హెచ్చుగా వున్నాయని వారు చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ కార్మికుల కనీసవేతనం రూ. 4—25లు ఉండగా కేరళలో రూ. 8 లు వున్నట్లు వారు తెలిపారు.

వినియోగదారుల ధరల సూచిని బట్టి మొదటి 300 పాయింట్లకు రూ. 300లు ఆపైన ప్రతి పాయింటుకు రూ. 1.30 వంతున ఇవ్వాలని వారు కోరారు.

వ్యవసాయ కార్మికులతో సహా రాష్ట్రంలో 1 కోటి 80 లక్షల మంది కార్మికులు ఉంటారని, దక్షిణాదిలోని నాలుగు రాష్ట్రాలలో సుమారు 4 కోట్ల మంది ఉండవచ్చునని వారు ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

[illegible] లో ప్రింటింగ్ ప్రెస్‌లో కనీస వేతనము ప్రస్తుతము రూ.118.00, కేరళలో రూ. 260 లు ఉన్నట్లు వారు చెప్పారు.

ప్రస్తుతం అమలులో ఉన్న కనీస వేతనాల చట్టం ప్రకారం ఐదేళ్ళకు ఒకసారి వేతనాలను సవరించవలసి ఉన్నప్పటికీ కర్నాటకలోని తోటల పెంపకం రంగంలో 21 ఏళ్ళుగా, తమిళనాడులో బియ్యం, పప్పుల మిల్లులలో 15 సంవత్సరాలుగా వేతనాలను సవరించలేదని వారు పేర్కొన్నారు.

పాండిచేరిలో ఈతకొడుతూ ఫ్రెంచి బాలుని దుర్మరణం

పాండిచ్చేరిలో, జులై 8:

ఈ సమీపంలోని సెరినిటి బీచ్‌లో 14 ఏళ్ళ వయస్సుగల ఫ్రెంచి బాలుని శవం ఒడ్డుకు కొట్టుకుని వచ్చింది.

పోలీసులు ఈ శవాన్ని స్వాధీనం చేసుకుని బాలుని తల్లిదండ్రులకు అప్పగించారు.

ఈ బాలుని పేరు గలిప్ పర్ట్యూస్. అతడు తల్లిదండ్రులు, అక్కచెల్లెళ్ళతో కలిసి భారత్‌ను చూడటానికి ఫ్రాన్సు నుండి ఇక్కడికి వచ్చాడు. సముద్రంలో ఈత కొడుతూ అతడు మునిగిపోయాడు.

జేబుకొట్టబోయిన మహిళ అరెస్టు

ఎల్లారెడ్డి, జులై 8:

[illegible] గ్రామవాసి [illegible] జేబులో నుండి 85 రూపాయలను తీసుకుంటుండగా ఒక యువతి పట్టుబడింది. ఆ యువతి మహారాష్ట్రకు చెందిన ముండెకొడు గ్రామ నివాసియని, ఆమె పేరు సునీత అనీ తెలిసింది.

హైదరాబాద్ మార్కెట్

హైదరాబాదు, జులై 8:

హైదరాబాదు మార్కెట్లో ధరలు ఈవిధంగా ఉన్నాయి —

బియ్యం		
కస్తూరి పాతవి	రూ.	296.00
కొత్తవి	రూ.	225.00
సాంబాలు పాతవి	రూ.	313.00
కొత్తవి	రూ.	230.00
హంసలు (పాతవి)	రూ.	235.00
(కొత్తవి)	రూ.	200.00
జొన్నలు—		
పచ్చవి	రూ.	156.00
తెల్లవి	రూ.	216.00
మొక్కజొన్నలు	రూ.	158.00
రాగులు	రూ.	155.00
గోధుమలు		
లచ్చి	రూ.	235.00
సర్బతి	రూ.	210.00
ఆముదాలు	రూ.	320.00
నువ్వులు	రూ.	700.00
మిర్చి (మేలురకం)	రూ.	800.00
పొట్టిరకం	రూ.	485.00
సెనగపప్పులు		
పొడుగు రకం	రూ.	188.00
పొట్టిరకం	రూ.	265.00
ఉల్లిపాయలు	రూ.	75.00
ధనియాలు	రూ.	600.00
చింతపండు	రూ.	600.00
పలవలు	రూ.	220.00
బెల్లం :		
1వ రకం	రూ.	475—00
2వ రకం	రూ.	360—00
కూరగాయలు 10కిలోల ధర		
హోల్‌సేలు:—		
ఉల్లిగడ్డలు	రూ.	15.00
టమోటాలు	రూ.	35.00
బెండకాయలు	రూ.	16.00
వంకాయలు	రూ.	12.50
పచ్చిమిర్చి	రూ.	16.00
చిల్లరగా		
టమేటోలు	రూ.	41.00
బెండకాయలు	రూ.	10.00
వంకాయలు	రూ.	11.00
పచ్చిమిర్చి	రూ.	15.50
హోల్‌సేల్ గంటి ?		
ఉల్లిగడ్డలు	రూ.	17.00
టమాటోలు	రూ.	37.50
బెండకాయలు	రూ.	15.00
వంకాయలు	రూ.	10.00
పచ్చిమిర్చి	రూ.	18.00
పళ్ళమార్కెట్లో ధరలు		
పచ్చిఅరటి గెల	రూ.	25.00
లోకల్	రూ.	29.00
యాపిల్ రాయల్ డెలిషియస్	రూ.	170.00
జామ (100)	రూ.	45.00
బత్తాయి (100 పళ్ళు)	రూ.	25.00
మామిడిపండ్లు వందకు		
బేనిషాన్	రూ.	80.00
తోతాపురి	రూ.	39.00

—— : o : ——

త్రాగిన మైకంలో మిత్రుని హత్య

కర్నూలు, జులై 8:

కర్నూలుతాలూకా పోలకల్లు గ్రామంలో ఇద్దరు మిత్రులు త్రాగిన మత్తులో [illegible] హత్య చేసినట్లు పోలీసులకు ఆలస్యంగా అందిన వార్తను బట్టి తెలుస్తున్నది.

ఫ్రాన్సులో నిరుద్యోగులు

పారిస్, జులై 8:

గ్రీందటేడాది 18,22,000 మంది ఫ్రెంచివారు నిరుద్యోగులుగా ఉన్నట్టు కార్మిక మంత్రిత్వ శాఖ తెలియజేసింది. ప్రస్తుత అంచనాల ప్రకారం ఈ ఏడాది వారి సంఖ్య 26 శాతం పెరిగినట్లు తెలుస్తున్నది.

Applied for a Bank Clerical Job?

If you have applied to BSRB, Southern Region for one of the 1921 bank clerical vacancies in Tamil Nadu, Pondicherry or 1409 vacancies in Andhra Pradesh, join our Bank Clerical Recruitment GUARANTEE COURSE BY POSTAL TUITION for sure success. Coaching fee is refunded in full if you fail in written test.

For details, write today for our free brochure to

NATIONAL SCHOOL OF BANKING
DADAR, BOMBAY-400 028. PHONE: 451110

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

భాగ్యలక్ష్మి

తేదీ 8-7-1981న హైదరాబాద్ నందు జరిగిన అయిదవ పదిహేను రోజుల డ్రా ఫలితాలు

	M	N	O
3 మొదటి బహుమతులు రు. 1,00,000 ఒక్కొక్కటి	226640 అనంతపూర్	369620 హైదరాబాద్	269098 తూ. గోదావరి
3 రెండవ బహుమతులు రు. 15,000 ఒక్కొక్కటి.	594863 తమిళనాడు	489070 మెదక్	205754 కరీంనగర్
3 మూడవ బహుమతులు రు. 5,000 ఒక్కొక్కటి	255483	574594	175554
ఈ దిగువ తెల్పిన ఆఖరు నంబర్లుగల్గిన టిక్కెట్లకు.			
15 నాల్గవ బహుమతులు రు. 1,000 ఒక్కొక్కటి	73570	16606	11872
30 ఐదవ బహుమతులు రు. 500 ఒక్కొక్కటి	45250 / 35109	90032 / 84304	99230 / 29559
150 ఆరవ బహుమతులు రు. 100 ఒక్కొక్కటి	1564	9965	1578
300 ఏడవ బహుమతులు రు. 50 ఒక్కొక్కటి	5373 / 2851	9417 / 4663	0789 / 9295
3,000 ఎనిమిదవ బహుమతులు రు. 10 ఒక్కొక్కటి	179 / 838	344 / 745	196 / 843
30,000 తొమ్మిదవ బహుమతులు రు. 5 ఒక్కొక్కటి	59 / 04	63 / 58	96 / 73

బహుమతుల సొమ్మును తే. 15.7.1981 తరువాత పొందవచ్చును. అయితే ఎట్టి పరిస్థితులలోను 8.9.1981 లో ముందుగానే క్లెయిము చేయవలెను.

సరైన ఫలితాల ప్రచురణకు తగినంత జాగ్రత్త వహించడం జరిగింది. ఫలితాలు ఆంధ్రప్రదేశ్ స్టేట్ గెజిట్ నందు ప్రకటించబడును. కేవలం ఇది మాత్రమే సక్రమమైనదిగా భావించబడును.

ఎం.వి.ఎస్. ప్రసాదరావు, ఐ.ఏ.ఎస్.

తేది : 8.7.81

డైరెక్టర్ ఆఫ్ స్మాల్ సేవింగ్స్ అండ్ స్టేట్ లాటరీస్, గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, [illegible] హైదరాబాదు—500 004.

"చిన్న మొత్తాల పొదుపు దేశ విభాగ్యానికి మదుపు."
"జాతీయ పొదుపు మొత్తాలలో పెట్టే పెట్టుబడి ప్రణాళికా బద్ధమైన దేశ ఆర్థిక ప్రగతిని పెంపొందిస్తుంది."

బహుమతి విధానం పెంచబడింది గెలిచేందుకు ఎక్కువ అవకాశాలు

3 మొదటి బహుమతులు రూ. 1,00,000/- ఒక్కొక్కటి

మొత్తము బహుమతుల విలువ: రూ. [illegible]

బహుమతుల మొత్తము: [illegible]

II బహుమతులు	3	రూ.	15,000/-	ఒక్కొక్కటి
III బహుమతులు	3	రూ.	5,000/-	ఒక్కొక్కటి
IV బహుమతులు	15	రూ.	1,000/-	ఒక్కొక్కటి
V బహుమతులు	30	రూ.	500/-	ఒక్కొక్కటి
VI బహుమతులు	150	రూ.	100/-	ఒక్కొక్కటి
VII బహుమతులు	300	రూ.	50/-	ఒక్కొక్కటి
VIII బహుమతులు	3,000	రూ.	10/-	ఒక్కొక్కటి
IX బహుమతులు	30,000	రూ.	5/-	ఒక్కొక్కటి

ఆరవ పదిహేనురోజుల డ్రా: 23-7-81

ఆంధ్రప్రదేశ్ స్టేట్ లాటరీ

జంట నగరాలలో సినిమాలు

తెలుగు:— సంగీత — తారకరామా. విమల్, శ్రీదేవి. జేగంటలు—సంధ్య 35, కమల్, మీరా, సత్యం, గోకుల్, అలంకార్. ప్రేమకానుక— సుదర్శన్ 70, అంజలి, సప్తపది — సంగం, రాజేశ్వర్. పూరికిచ్చిన మాట— సంధ్య 70. గడసరి అత్త సొగసరి కోడలు— బసంత్, పారడైజ్.టాకీస్ డ్రైవర్—దేవి 70, అజంతా. ప్రేమాభిషేకం— సుదర్శన్ 35. ఇల్లాలు — వెంకటేశ. న్యాయంకావాలి— కిషోర్. సత్యం శివం— ప్రభాత్ 70, అల్కా. పాలు నీళ్ళు—శాంతి. పహారాయుదారివంటి గాడు—చిత్రాణి. దీపారాధన—విజయలక్ష్మి. గురుశిష్యులు—మారుజా. ఆకలిరాజ్యం— స్వామి. వూరికి మొనగాడు — శ్రీరమణ. ఎర్రమల్లెలు — నోబుల్. [illegible] భాగ్యాలు—రవి థియేటర్. భోగిమంటలు—సాగర్, జగత్. రామదండు—అప్సర. ఏజెంట్ గోపి — కల్పన. [illegible]—రీగల్. కంచికామాక్షి—అమర్. స్వర్గం— శారద.

హిందీ:— గంగాధాం— పద్మావతి, కృష్ణ, ప్రకాష్. బందిష్— శోభన. శంకర్ శంభు— విక్రాంతి. ఏక్ హై నషా — నటరాజ్. పాకీజా— లత. బీస్‌సాల్ బాద్, — అశోక్. బీవీహో తో ఏసీ — దిల్‌షాద్, సత్య. ఖూన్ కి టక్కర్— రామకృష్ణ 35. సజనా స్యార్ కా— సప్న 35. కుద్రత్— ఫలక్‌నుమా 70. రాకీ— సంతోష్ 70, మంజు. చక్ర— ప్రభాత్ 35. లావారిస్— మినీప్యాలెస్. వక్ష్ కా బద్లా—నవరంగ్. కలియుగ్— తాయుల్. నసీబ్— జమ్రుద్, ప్రశాంత్, సుధా. క్రాంతి— వెంకటరమణ 70. లవ్‌స్టోరీ— రామకృష్ణ 70. మంజిలేం—

జియా. త్రిశూల్— ఆశా. ఏజెంట్ వినోద్ — విశ్వనాథ్. మనపురుష—అంజ.

ఇంగ్లీషు:— డైమండ్స్ ఆర్ ఫర్ ఎవర్— స్కైలైన్. ఎక్సిస్— సంగీత్ 70. ది క్రేజీబాయ్స్ ఆఫ్ ది గేమ్స్—స్టెర్లింగ్. ది స్వార్మ్— సుభాష్. కోమా— అమరావతి. వెన్ ఏ మాన్ రాన్ అవుట్— శ్రీనివాస 35. ఎవ్రీ ఇవ్ ఆడజ్ట్ బుక్ వియర్ ఎనీమోర్— షహీన్ 35. ది మాన్ ఫ్రమ్ హాంగ్‌కాంగ్— టివోలి. టాప్ డాలర్— ప్లాజా. ప్రెగ్నెన్సీ అండ్ చైల్డ్ బర్త్—లిబర్టీ, శేష్‌మహల్. ది మాగ్నిఫిషియంట్ సెవెన్— ఆనంద్. వైట్ హిమాలయన్ మాన్—షన్.

మలయాళం— విద్యార్థి రాజన్ కథ—డైమండ్. స్వీట్ గేమ్స్— లైట్‌హౌస్.

ఉదయం సినిమాలు

తెలుగు:— వీరపాండ్య కట్టబ్రహ్మన— మీరా. టక్కరి దొంగ చక్కని చుక్క— బసంత్. సోగ్గాడు— దేవి. మనుషులంతా ఒక్కటే— సుదర్శన్ 35. హరిశ్చంద్రుడు— సుదర్శన్ 70. లక్ష్మాధికారి— శాంతి. సీతా కళ్యాణం— సంధ్య 70. ఐ లవ్ యూ— సంగం. చెప్పిందిచేస్తా— సుభాష్. శంకరం మని — చిత్రాణి. ప్రేమాభిషేకం— అంజలి. రతీ మన్మథ— లిబర్టీ. జీవన తరంగాలు— పద్మావతి. అప్పుడుమళ్ళి నవాల్ — విక్రాంతి. మహాగురుసనులు— సుధా. ఆత్మబలం— శ్రీనివాస 35. దేవదర్శనం— వెంకటేశ. జీవనజ్యోతి— ప్రభావతి 35. సప్తపది—లత. సంగీత— అమరావతి, మంజు. రాజాధిరాజు— రాజేశ్వర్. బంగారు పతకం— కల్పన. [illegible] పంటలు — శారద. మనుషులు మారాలి— జగత్. దేవీ [illegible]— అజంతా.

హిందీ:— గంగాధాం— దిల్‌షాద్. చక్ర— జమ్రుద్, ప్రశాంత్. లవ్‌స్టోరీ— సంగీత్. అందాజ్— ఆనంద్. లావారిస్ — ప్రభాత్ 70. ఇన్‌సాఫ్ కా తరాజు— సంతోష్ 70. హంకదమ్— సప్న 35. జవానీ కీ భూల్ — కిషోర్, నటరాజ్ సూరజ్. ఏక్ బార్ కహో— రాయల్. దిల్ ఔర్ పత్థర్— పారడైజ్, అశా. ధువా— ఫలక్‌నుమా 70.

ఇంగ్లీషు:— ప్రెగ్నెన్సీ అండ్ చైల్డ్ బర్త్— సంగీత్.

మలయాళం:— [illegible]— గోకుల్. విద్యార్థి రాజన్ కథ— షహీన్ 35. కామకన్య— అశోక్.

మాంచెస్టర్‌కు అల్లర్ల వ్యాప్తి

మాంచెస్టర్, జులై 8:

నగరంలో బుధవారం ఉదయం అల్లర్లు ప్రారంభమయాయి. దుకాణాలు తగులబెట్టబడ్డాయి. అగ్నిమాపకదళంపై రాళ్లు విసరబడ్డాయి. మాస్ సైడ్ జిల్లా ప్రాంతంలో ఈ అలర్లు చెలరేగాయి.

కొన్నివందలమంది నల్లజాతి యువకులు, కొందరు శ్వేతజాతివారు ఉత్తరలండన్‌లో అల్లర్లకు దిగిన కొద్దిగంటలలోనే ఇక్కడ కూడా ప్రారంభమయాయి. లండన్ అల్లర్లలో 40 దుకాణాలు దోపిడీ అయాయి. పోలీసులపై రాళ్లు, సీసాలు కాంక్రీటు పెళ్లలు విసరబడ్డాయి.

లివర్‌పూల్‌కు 60 కి. ఉత్తరంగా మాంచెస్టర్ నగరం వున్నది.



జీవితంలో రకరకాల అవకాశాలు వస్తూ ఉంటాయి. వచ్చిన అవకాశాలను తెలివిగా ఉపయోగించుకొనే వారినే విజయం వరిస్తుంది. అవకాశాలు అందిరావడానికి డబ్బు అవరోధం కాకుండా మార్గదర్శి మీకు తోడ్పడుతుంది.

మార్గదర్శిలో మీ అవసరాలకు అనుగుణంగా వివిధ రకాల చిట్‌లు ఉన్నాయి. తేలికయిన వాయిదాల్లో మీరు పొదుపుచేసే వీలుంది. లాభసాటి డివిడెండ్లు తోడవుతూ పెరిగి పెద్దయ్యే మొత్తాన్ని తిరిగి మీరు పొందవచ్చును. మీ జీవితమూ, మీ తోటివారి జీవితాలూ మరింత శోభాయమానం కావడానికి ఆ మొత్తం ఉపకరిస్తుంది. మార్గదర్శిలో పొదుపు చెయ్యడం నవజీవనానికి నాంది అని లక్షమందికి పైగా ఇప్పటికే గ్రహించారు. మరి, మీ మాటేమిటి ?

డబ్బు కోసమేనా మీ చింత - మార్గదర్శి వున్నది మీ చెంత!

మార్గదర్శి
చిట్‌ఫండ్ ప్రైవేటు లిమిటెడ్
మార్గదర్శి హౌస్, అబిడ్ సెంటర్, హైదరాబాద్ - 500 001.

శాఖలు: ●అబిడ్ సెంటర్, హైదరాబాద్ ●లక్డీకాపూల్, హైదరాబాద్ ●చిక్కడపల్లి, హైదరాబాద్ ●అమీర్‌పేట, హైదరాబాద్ ●చంద్రలోక్ కాంప్లెక్స్, సికింద్రాబాద్ ●బీసెంట్ రోడ్, విజయవాడ ●బందరు రోడ్, విజయవాడ ●మెయిన్ రోడ్, గుంటూరు ●మెయిన్ రోడ్, కాకినాడ ●ఇన్నీసుపేట, రాజమండ్రి ●నెహ్రూ రోడ్, కర్నూలు ●మెయిన్ రోడ్, విశాఖపట్నం ●జె. పి. ఎన్. రోడ్, వరంగల్

KIRON/MCF/81/3

ఎస్. ఎస్. సి. పరీక్షా ఫలితాలు

(VIIIవ పేజీ తరువాయి)

46 49 50 52 54 55 56 57
60 61 62 63 65 66 67 71
73 74 76 79 81 83 84
88 92 95 96 97 99 803
04 05 06 09 28 46 943
44 46 47 53 61 64 68 72
78 82 89 90 91 93 95 96
97 98.

402000 02 16 19 26 27
37 40 77 82 83 88 90 92
94 101 04 07 09 11 12
13 18 20 44 45 47 48 49
67 70 76 81 88 93 96
259 60 62 63 64 65 69
72 74 76 78 79 89 90
92 93 95 96 98 99 300
02 06 10 14 15 25 33 34
36 37 38 39 40 41 42 51
52 54 56 57 64 73 75 80
83 86 88 89 90 91 93 94
95 96 97 98 99 400 01 02
03 04 05 06 07 10 11 12
13 15 16 21 22 25 27 31
32 33 34 35 36 37 39
40 41 48 49 55 56 63
64 65 66 67 68 71
72 73 79 84 87 88 89 90
94 98 500 01 03 04 07
08 09 10 12 13 14 15 16
17 18 19 20 22 26 31 32
39 43 44 617 18 19 20
21 22 23 24 25 26 27 29
30 31 33 34 39 41 44 47
54 55 56 57 58 59 60 61
62 65 74 75 76 77 78 79
80 82 83 85 86 88 90 91
92 93 94 95 96 97 98 99
700 01 02 03 04 05 09
10 11 13 14 19 20 23 24
26 27 28 29 30 31 33 34
39 40 41 42 43 44 47 48
49 50 51 52 55 56 57 61
62 63 67 68 69 70 71 72
73 74 75 76 78 79 80
82 83 92 94 95 96 97 98
99 802 03 05 06 07 08
09 10 11 12 14 16 19 25
86 87 88 957 913 15 21
22 24 26 27 28 29 30 31
33 34 36 37 39 40 41 45
46 47 50 51 53 54 56 57
66 68 69 71 72 73 79 80
84 85 88 89 91 96 97
98 99.

403000 01 02 03 04
05 06 07 08 09 10 11 12
13 14 15 19 68 69 72 74
75 76 77 79 80 82 139
40 41 49 51 53 64 65 71
73 74 76 77 78 85 86 87
88 89 90 91 92 94 95
202 04 06 07 09 10 11
12 13 14 15 17 25 26 27
28 29 31 32 33 35 36 37
38 39 40 41 42 43 45 46
47 48 49 62 63 64 65
66 67 69 70 71 72 74
76 77 78 79 82 85 96
98 99 301 06 07 08 09
10 12 16 17 18 19 21
22 23 32 33 34 36 37 38
39 40 41 42 43 44 45 46
47 49 50 51 52 54 55 56
408 09 11 12 13 18 19
21 22 23 24 26 31 32
33 40 41 42 43 44 46 48
49 50 51 52 53 56 58 59
63 64 67 68 70 71 73
74 75 77 78 79 80 84 86
87 93 503 04 06 07 08
09 10 12 15 17 79 82 83
84 86 87 90 94 96 97 99
600 02 03 06 07 08
10 11 12 17 18 19 20 21
22 24 25 26 27 28 29 30
31 32 33 34 35 36 37 38
39 40 43 44 45 46 47 48
49 50 51 52 53 54 55 56
59 60 63 65 66 67 69 72
76 79 84 89 90 92 96 98
700 02 05 06 07 08 09
10 14 15 16 17 23 27 28
29 30 31 33 51 52 53 54
55 56 58 60 65 66 67 69
70 72 73 74 75 76 77
